రక్తమోడిన రహదారులు

నగరం, శివారు ప్రాంతాల్లో జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో నలుగురు మరణించారు. దాదాపు 14 మంది గాయపడ్డారు. గాయపడిన వారంతా వేర్వేరు ప్రాంతాల్లోని ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. అతివేగం, నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదాలు జరిగినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఆయా ప్రాంతాల్లో జరిగిన రోడ్డు ప్రమాదాల వివరాలిలా ఉన్నాయి.

శామీర్‌పేటలో డివైడర్‌ను..

శామీర్‌పేట: కారు డివైడర్‌ను ఢీకొన్న ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందింది. ఆ కారులో ప్రయాణిస్తున్న మరో ముగ్గురికి గాయాలయ్యాయి. ఈ ఘటన శామీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం సాయంత్రం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. భూపాలపల్లి జిల్లా బొమ్మాపూర్ గ్రామానికి చెందిన మనోహర్‌రెడ్డి, తల్లి పుష్పలత (48), అక్క రష్మిత, కోడలు రయన్నితో కలిసి భూపలపల్లి నుంచి నిజాంపేటకు కారులో ప్రయాణం చేస్తున్నారు. శామీర్‌పేట ఓఆర్ఆర్‌పై వర్షం కారణంగా ప్రమాదవశాత్తు కారు డివైడర్‌ను ఢీకొట్టి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో పుష్పలత తలకు తీవ్రగాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందగా.. కారు నడుపుతున్న మనోహర్‌రెడ్డి, రష్మిత, రియన్నిలకు స్వల్ప గాయాలయ్యాయి. ఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మేడ్చల్‌లో వెనుక నుంచి..

మేడ్చల్ పీఎస్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. ఈ ఘటన సోమవారం రాత్రి జరిగింది. పోలీసుల కథనం ప్రకారం. శేరిలింగంపల్లి నివాసి కొంపల్లి వెంకట్ రెడ్డి(55) సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్నాడు. సోమవారం రాత్రి తన బంధువులు ఇద్దరితో కలిసి ద్విచక్ర వాహనంపై మేడ్చల్ వైపు వస్తున్నాడు. మేడ్చల్ పారిశ్రామిక ప్రాంతంలో ఆగి ఉన్న కారు డోర్‌ను తీయడంతో ద్విచక్ర వాహనానికి తగిలి కింద పడిపోయారు. అదే సమయంలో వీరి వెనుక నుంచి వచ్చిన డీసీఎం చక్రాలు వెంకట్‌రెడ్డి తలపై నుంచి వెళ్లాయి. దీంతో అతడు అక్కడికక్కడే మరణించాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని.. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

ఒకరి మృతి.. మరొకరికి గాయాలు

మేడ్చల్, సెప్టెంబర్ 30: రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరొకరికి గాయాలయ్యాయి. ఈ ఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. జగద్గిరిగుట్టకు చెందిన మజ్జి శ్రీకాంత్, మున్నూరు నరేశ్ ద్విచక్ర వాహనంపై సోమవారం తెల్లవారుజామున కామారెడ్డి వైపు నుంచి వస్తుండగా.. మేడ్చల్ మున్సిపాలిటీ అత్వెల్లికి సమీపంలోకి రాగానే మజీద్ వద్ద డివైడర్‌ను ఢీ కొట్టారు. ఈ ఘటనలో శ్రీకాంత్ అక్కడికక్కడే మృతి చెందగా.. నరేశ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని, గాయాల పాలైన నరేశ్‌ను ఆస్పత్రికి తరలించారు. శ్రీకాంత్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

అతివేగం ప్రాణం తీసింది

సుల్తాన్‌బజార్, సెప్టెంబర్ 30: అతివేగం ఒక యువకుడి ప్రాణాలు తీసింది. ఈ ఘటన నాంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం తెల్లవారుజామున జరిగింది. ఇన్‌స్పెక్టర్ అప్పలనాయుడు కథనం ప్రకారం.. హయత్‌నగర్ ప్రాంతానికి చెందిన సాయితేజ (24)జెన్‌ప్యాక్ ఉద్యోగి. విధుల్లో భాగంగా సోమవారం తెల్లవారుజామున క్యాబ్‌లో తోటి ఉద్యోగులు సాయి సుధ, సాయికిషన్, మాధురి, సందీప్‌తో కలిసి గచ్చిబౌలికి బయలు దేరారు. హయత్‌నగర్ నుంచి గచ్చిబౌలిలోని జెన్‌ప్యాక్‌కు బయలుదేరిన క్యాబ్.. తెల్లవారుజాము 5 గంటల సమయంలో మాసబ్‌ట్యాంక్‌లోని ఫ్లై ఓవర్ సమీపంలోకి రాగానే.. ఓ ద్విచక్రవాహనాన్ని ఓవర్ టేక్ చేయబోయి.. అదే వేగంతో క్యాబ్ డ్రైవర్ సాయివంశీ డివైడర్‌ను ఢీకొట్టాడు. దీంతో డ్రైవర్ పక్కన ఫ్రంట్ సీట్లో కూర్చున్న సాయితేజ (24)అక్కడికక్కడే మృతి చెందాడు. మిగిలిన నలుగురు ఉద్యోగులు, డ్రైవర్‌కు తీవ్ర గాయాలు కావడంతో అత్తాపూర్‌లోని శ్రీకర హాస్పిటల్‌కు తరలించారు. ప్రస్తుతం అందరూ చికిత్స పొందుతున్నారు. సమాచారం అందుకున్న నాంపల్లి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదాన్ని పరిశీలించారు. సాయితేజ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించి, అనంతరం ఆ మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు.

పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్ వేపై..

మైలార్‌దేవ్‌పల్లి: అతివేగంగా వచ్చిన కారు డివైడర్‌ను ఢీకొట్టి బీభత్సం సృష్టించింది. ఈ ఘటన రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. శంషాబాద్ నుంచి పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్ వే మీదుగా మెహిదీపట్నం వైపు ఓ కారు వెళ్తోంది. అతివేగంగా వెళ్తున్న ఆ కారు పిల్లర్ నంబర్ 285 వద్దకు రాగానే ఒక్కసారిగా డివైడర్‌ను ఢీకొని.. పక్క రోడ్డులోకి వెళ్లి బీభత్సం సృష్టించింది. ప్రమాదం జరిగిన సమయంలో కారులో ముగ్గురు ఉన్నట్టు గుర్తించారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం వెంటనే ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంతో ఎక్స్‌ప్రెస్ వేపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదానికి గురైన కారును పక్కకు తీసి.. ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జిమ్ సెంటర్‌కు మత్తు ఇంజక్షన్లు

వాహనంలో తరలిస్తుండగా పట్టుకున్న పోలీసులు

కేసు నమోదు.. ఇద్దరి అరెస్టు

ఖైరతాబాద్, సెప్టెంబర్ 30: జిమ్ సెంటర్‌కు మత్తు ఇంజక్షన్లు సరఫరా చేస్తున్న ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. ఎస్ఐ ప్రదీప్ కథనం ప్రకారం.. యూసుఫ్‌గూడ శ్రీకృష్ణనగర్‌కు చెందిన మహ్మద్ నయాముద్దీన్ (39) ఎలక్ట్రీషియన్. సైనిక్‌పురిలోని కందిగూడకు చెందిన నామ్‌దేవ్ మహేశ్ అలియాస్ సిద్దూ (32) రియల్ ఎస్టేట్, ఫైనాన్స్ వ్యాపారి. సోమవారం వీరిద్దరు కలిసి స్కూటర్‌పై వెళ్తూ.. కమ్మ సంఘం లేన్‌లోని విజయ టవర్స్ వద్ద అనుమానాస్పదంగా కనిపించారు. దీంతో వారిని పోలీసులు ప్రశ్నించగా, తడబడ్డారు. వెంటనే వాహనాన్ని తనిఖీ చేయగా, అందులో ఏడు ఇంజక్షన్లు, రూ.4,900 నగదు కనిపించింది. వాటి గురించి ఆరా తీయగా, ఇన్సూలిన్ ఇంజక్షన్లు అంటూ చెప్పుకొచ్చారు. వాటి లేబుల్‌పై పెంటాజోసిన్ అని రాసి ఉంది. ఆ పేరుతో గూగుల్‌లో పరిశీలించగా, అది తీవ్రమైన నొప్పి, మత్తుకు పనిచేస్తుందని తేలింది. దీనిపై వారిని ప్రశ్నించగా, వారు అక్కడి నుంచి పారిపోయే ప్రయత్నం చేశారు. వెంటనే వారిని అదుపులోకి తీసుకొని, ఆ ఇంజక్షన్లను బంజారాహిల్స్ క్లూస్ టీమ్ ఇన్‌స్పెక్టర్‌కు అందజేశారు. అనంతరం డ్రగ్ ఇన్‌స్పెక్టర్‌కు సమాచారమిచ్చారు. పరీక్షించిన డ్రగ్ ఇన్‌స్పెక్టర్.. అవి మత్తు ఇంజక్షన్లని తేల్చారు. మహ్మద్ నయాముద్దీన్‌ను విచారణ చేయగా, అతడి తండ్రి టీఎస్ఎస్‌పీలో రిటైర్డ్ హెడ్‌కానిస్టేబుల్ అని తెలిపాడు. అతడు మరణించిన తర్వాత తల్లి, సోదరితో కలిసి ఉంటున్నాడు. యూసుఫ్‌గూడలోని పవర్ డెన్ జిమ్‌లో చేరిన సమయంలో జిమ్ ట్రైనర్ అక్కడికి వచ్చే వారితో పాటు అతడికి కూడా ఇంజక్షన్లు ఇచ్చేవాడని, దీంతో దానికి బానిసయ్యానని చెప్పాడు. ఆ ఇంజక్షన్లను శ్రీశైలంలోని సున్నీపెంటలో ఉండే ఓ మెడికల్ షాపులో తెచ్చేవాడని, వాటిని నామ్‌దేవ్ మహేశ్ అలియాస్ సిద్దూ, శైలేంద్ర లవన్ కుమార్ యాదవ్, సురేశ్ సాయి కిరణ్, నిఖిల్ యాదవ్, గణేశ్, మనీశ్ యాదవ్.. తదితరులకు సరఫరా చేసే వాడని తెలిపాడు. వినియోగదారుడైన నామ్‌దేవ్ మహేశ్‌కు అందించే క్రమంలోనే పట్టుకున్నామని పోలీసులు చెప్పారు. ఇంజక్షన్లు పార్శిల్ సర్వీస్‌లో వస్తున్నట్టు తమ దర్యాప్తులో తేలిందన్నారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అవయవదానం..

చర్మంతో సహా పలు అవయవాల సేకరణ

జయమ్మ (ఫైల్)

ఖైరతాబాద్, సెప్టెంబర్ 30: తాను మరణిస్తూ.. పలువురికి ప్రాణం పోసిందో మహిళ. మహబూబ్‌నగర్ జిల్లా మక్తల్‌కు చెందిన జయమ్మ(41) ఈ నెల 24న నడుస్తున్న బస్సు నుంచి కిందపడటంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. ఆమెను స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించారు. అనంతరం ఆమెను నగరంలోని ఉస్మానియా ఆస్పత్రికి తీసుకొచ్చారు. చికిత్స పొందుతున్న జయమ్మకు ఆదివారం బ్రెయిన్ డెడ్ అయినట్లు వైద్యులు నిర్ధారించారు. జీవన్‌దాన్ ప్రతినిధులు ఆమె కుటుంబసభ్యుల అంగీకారం మేరకు.. జయమ్మ నుంచి లివర్, రెండు కిడ్నీలు, కార్నియాలు, తొలిసారిగా చర్మాన్ని కూడా సేకరించారు. అవయవదానానికి ముందుకొచ్చిన కుటుంబసభ్యులను వైద్యులు, జీవన్‌దాన్ ప్రతినిధులు అభినందించారు.

సమావేశంలో మాట్లాడుతున్న దేవేందర్ రెడ్డి

అద్దె బకాయిలు చెల్లించకుంటే గురుకులాలకు తాళం వేస్తాం..

ఖైరతాబాద్, సెప్టెంబర్ 30: ప్రైవేట్ భవనాల్లో ఉన్న గురుకులాలకు 30 నెలల అద్దె బకాయిలను చెల్లించకుంటే ఈ నెల 15 తర్వాత వాటికి తాళాలు వేస్తామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గురుకుల విద్యాలయ ప్రైవేట్ భవన యాజమాన్య సంఘం హెచ్చరించింది. సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన మీడియా సమావేశంలో సంఘం అధ్యక్షుడు దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో 950 గురుకులాలు, 150 జ్యోతిరావు పూలే గురుకులాలు, మొత్తం 1100 అద్దె భవనాల్లో గురుకులాలు కొనసాగుతున్నాయని, రూ. 500 కోట్ల అద్దె బకాయిలు రావాల్సి ఉన్నదని చెప్పారు. ఈ విషయమై ఇప్పటికే పలువురు మంత్రులకు వినతి పత్రాలు ఇచ్చామన్నారు. నిర్దేశిత సమయంలోగా అద్దెలు చెల్లించకపోతే భవనాలకు తాళాలు వేస్తామని చెప్పారు. ఈ సమావేశంలో సలహాదారు కొండ దేవయ్య పటేల్, బండి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

సోమవారం బంజారాహిల్స్‌లో పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్‌ను హైదరాబాద్ పోలో రైడింగ్ క్లబ్ (హెచ్‌పీఆర్‌సీ) అధ్యక్షుడు ఆర్.చైతన్య కుమార్, స్పోర్ట్స్ విలేజ్ సీఈఓ మహ్మద్ షంశొద్దీన్ కలిసి సన్మానించారు.

'శ్రీ చైతన్య అక్షర'లో తనిఖీలు..

మాదాపూర్, సెప్టెంబర్ 30: శ్రీ చైతన్య అక్షర భవన్ క్యాంపస్‌లో నెలకొన్న సమస్యలపై మీడియాలో వచ్చిన వార్తకు స్పందించిన తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ నెరెళ్ల శారద సోమవారం పరిశీలించారు. క్యాంపస్‌తో పాటు తరగతి గదులు, మెస్‌ను తనిఖీ చేసి విద్యార్థులకు నాసిరకం ఫుడ్ పెడుతుండటంతో మండిపడ్డారు. హాస్టల్ గదులు ఇరుకుగా ఉండటంతో ఒకే రూంలో ముగ్గురు నుంచి నలుగురు విద్యార్థినులను ఉంచడంతో మండిపడ్డారు. క్యాంపస్ విద్యార్థులతో మాట్లాడి కళాశాల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం శ్రీ చైతన్య కళాశాల మేనేజ్‌మెంట్‌కు.. మహిళా కమిషన్ చైర్మన్ సమన్లు జారీ చేశారు. పిల్లల భద్రతపై రాజీపడే ప్రసక్తే లేదని, కళాశాలపై చర్యలు తీసుకుంటామని, తప్పు చేసే వారెవరైనా వదిలిపెట్టేది లేదన్నారు.

కార్పొరేటర్ మురుగేష్‌పై హత్యాయత్నం..!

మల్కాజిగిరి, సెప్టెంబర్ 30: కార్పొరేటర్ మురుగేష్‌పై జరిగిన హత్యాయత్నం ఘటన మీడియా సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నది. పోలీసులు మాత్రం తమకేం తెలియనట్లు వ్యవహరిస్తున్నారు. ఈ నెల 23న మల్కాజిగిరిలో కార్పొరేటర్ మురుగేష్‌పై హత్యాయత్నం జరగగా.. రక్తం మోడుతూ పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేశారు. ఈ విషయాన్ని మాత్రం పోలీసులు గోప్యంగా ఉంచగా.. సోషల్ మీడియాలో ఈ విషయం హల్‌చల్ అవుతున్నది. ఇకనైనా పోలీసులు ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

సీఈఐఆర్ పోర్టల్ సాయంతో దొరికిన ఫోన్లు

90 సెల్‌ఫోన్లను బాధితులకు అప్పగించిన పోలీసులు

వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ కృష్ణయ్య

మన్సూరాబాద్, సెప్టెంబర్ 30: అపహరణకు గురైన సెల్‌ఫోన్లను సీఈఐఆర్ పోర్టల్ సహాయంతో ట్రాక్ చేసి గుర్తించిన ఎల్బీనగర్ పోలీసులు వాటిని స్వాధీనం చేసుకున్నారు. వివిధ ప్రాంతాల నుంచి స్వాధీనం చేసుకున్న 90 సెల్‌ఫోన్లను బాధితులకు అందజేశారు. ఎల్బీనగర్‌లోని ఏసీపీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ కృష్ణయ్య ఈ వివరాలను వెల్లడించారు. బస్టాపులు, కూరగాయల మార్కెట్లు, బస్సు ప్రయాణాల సమయంలో సెల్‌ఫోన్లు అపహరణకు గురైన ఘటనలపై బాధితులు ఎల్బీనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసుల దర్యాప్తు చేపట్టారు. సంవత్సరం కిందట కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సీఈఐఆర్ పోర్టల్ (సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిఫికేషన్ రిజిస్టర్)లో బాధితులు వివరాలను నమోదు చేశారు. పోర్టల్‌లో ఐఎంఈ నంబర్, ఫోన్ మోడల్, సెల్‌ఫోన్ పోయిన సమయంలో బాధితుడు వాడుతున్న సిమ్, ఫోన్ నంబర్‌ను కూడా అప్‌లోడ్ చేశారు. తస్కరించిన ఫోన్లను ఇతరులు వినియోగించుకునేందుకు అందులో సిమ్ వేయగానే.. ఆటోమెటిక్‌గా సదరు ఫోన్ బ్లాక్ అవుతుంది. వెంటనే సదరు సమాచారం వెబ్‌సైట్ ద్వారా పోలీసులకు చేరుతుంది. ఈ సమాచారంతో సెల్‌ఫోన్లను వినియోగిస్తున్న వ్యక్తుల పూర్తి వివరాలు, చిరునామా తెలుస్తుంది. అపహరణకు గురైన సెల్‌ఫోన్లను వినియోగిస్తున్న వారంతా సామాన్యులే కావడం, గుర్తు తెలియని వ్యక్తులు తక్కువ ధరలో సెల్‌ఫోన్లు అమ్మడంతో కొని వినియోగిస్తున్నారని పోలీసులు గుర్తించారు. చోరీ సమాచారాన్ని వారికి తెలిపి ఆ సెల్‌ఫోన్లను వారి నుంచి రికవరీ చేశారు. అపహరణ గురైన ఫోన్లను నగరంతో పాటు పశ్చిమ బెంగాల్, కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో వినియోగిస్తున్నారు. వారి వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న 90 సెల్‌ఫోన్లను ఎల్బీనగర్ ఏసీపీ కార్యాలయంలో బాధితులకు అందజేశారు. ఈ సమావేశంలో ఎల్బీనగర్ ఇన్‌స్పెక్టర్ వినోద్‌కుమార్, డీఎస్ఐ నరేందర్ పాల్గొన్నారు.

సాహితీ ఇన్‌ఫ్రా డైరెక్టర్ లక్ష్మీనారాయణ రిమాండ్

14 రోజుల ఈడీ కస్టడీ కోరుతూ పిటిషన్ దాఖలు

నాంపల్లి కోర్టులు, సెప్టెంబర్ 30 (నమస్తే తెలంగాణ): రియల్ ఎస్టేట్ వ్యాపారం పేరుతో వేలాది మందిని మోసం చేసిన సాహితీ ఇన్‌ఫ్రా మేనేజింగ్ డైరెక్టర్ భూదాటి లక్ష్మీనారాయణను ఈడీ పోలీసులు అరెస్టు చేసి, సోమవారం నాంపల్లిలోని ఈడీ కోర్టులో హాజరుపర్చారు. సంస్థ ఎండీగా ఎలాంటి మోసాలకు పాల్పడలేదని, అక్రమంగా ఆయనను ఈడీ అరెస్టు చేసి విచారణ చేపట్టిందని నిందితుడి తరపు న్యాయవాది కోర్టుకు వాదనలు వినిపించారు. బాధితుల ఫిర్యాదు మేరకు సాహితీ ఇన్‌ఫ్రా సంస్థకు చెందిన రూ.200 కోట్ల ఆస్తులను సీసీఎస్ పోలీసులు జప్తు చేశారు. ఈ కేసు ఆధారంగా కోట్లల్లో మోసం జరిగినట్టు ప్రాథమిక విచారణలో తెలడంతో ఈడీ విచారణ చేపడుతోందని, నిందితుడి నుంచి సాక్ష్యాధారాలను సేకరించాల్సి ఉన్నదని పిటిషన్‌లో ఈడీ పేర్కొన్నది. ఇరువైపులా వాదనలు విన్న కోర్టు.. నిందితుడిని రిమాండ్‌కు తరలిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అధికారులు నిందితుడిని చంచల్‌గూడ జైలుకు తరలించారు. రూ.1,500 కోట్లు వసూలు చేసి బోర్డు తిప్పేయడంతో హైదరాబాద్ సీసీఎస్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారని, ఈ సంస్థపై 50కి పైగా కేసులు నమోదయ్యాయని ఈడీ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఈడీ కార్యాలయంలో చేపట్టిన విచారణకు నిందితుడు సహకరించలేదని, విచారణ నిమిత్తం 14 రోజుల పాటు ఈడీ కస్టడీకి అప్పగించాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేసింది. సోమవారం (నేటి నుంచి) నుంచి 14వ తేదీ వరకు ఈడీ కస్టడీకి ఇవ్వాలని కోరినప్పటికీ కౌంటర్ దాఖలు చేయాలని నిందితుడి తరపు న్యాయవాదిని ఆదేశిస్తూ.. ఈడీ కోర్టు జడ్జి సురేశ్ విచారణను మంగళవారానికి వాయిదా వేశారు.

కేసులను తక్షణమే పరిష్కరించాలి

ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య

మేడ్చల్ కలెక్టరేట్, సెప్టెంబర్ 30: ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను తక్షణమే పరిష్కరించి, బాధితులకు న్యాయం చేయాలని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య అన్నారు. మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ.. పోలీసులు ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదు చేసినప్పుడు, కేసుకు అవసరమైన సాక్ష్యాలను ప్రవేశపెట్టి కోర్టులో బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని సూచించారు. ప్రభుత్వం చేపట్టిన పౌరహక్కుల రక్షణ చట్టం (ప్రొటెక్షన్ ఆఫ్ సివిల్ రైట్స్– పీసీఆర్), అట్రాసిటీ నివారణ చట్టం (ప్రివెన్షన్ ఆఫ్ అట్రాసిటీ– పీఓఏ) ఖచ్చితంగా అమలు అయ్యేలా అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డీఆర్ఓ హరిప్రియ, డీసీపీలు సురేశ్, కొటిరెడ్డి, జిల్లా ఎస్సీ, ఎస్టీ కమిటీ సభ్యులు వెంకటేశ్, ధన్‌రాజ్ నాయక్, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారి వినోద్‌కుమార్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

వామ్మో.. సర్కార్ మందులు.!

బాధితుడికి ఇచ్చిన దగ్గు మందు

మైలార్‌దేవ్‌పల్లి, సెప్టెంబర్ 30: కాలం చెల్లిన మందులు సరఫరా చేస్తూ.. పేద ప్రజల ప్రాణాలతో ప్రభుత్వ ఆస్పత్రులు చలగాటం ఆడుతున్నాయి. నార్సింగి ప్రాంతానికి చెందిన కిరణ్ దగ్గు సమస్యతో సోమవారం నార్సింగిలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లాడు. అక్కడ డాక్టర్ పరిశీలించి.. ఫెనిరామిన్ మలీట్ సిరప్, మందులు రాశారు. కిరణ్ మందులు, టానిక్ తీసుకునేందుకు పక్కనే ఉన్న ప్రభుత్వ ఫార్మసీకి వెళ్లాడు. సిరప్ ఇవ్వాలని కోరగా ఫార్మసీ సిబ్బంది ఇచ్చారు. మందులు తీసుకొని ఇంటికి వెళ్లి పరిశీలించగా.. ఆ సిరప్‌లో ఆయిల్ వాసనతో పాటు కుళ్లిపోయిన స్థితిలో కనిపించింది. వెంటనే ఆస్పత్రికి వెళ్లి ప్రశ్నించగా.. మేము ఇచ్చినప్పుడు సరిగానే ఉండే.. మీరే ఇంటికి వెళ్లి ఆయిల్ కలిపారని దురుసుగా ప్రవర్తించారు. అనంతరం మరో సిరప్ ఇవ్వాలని కోరగా.. అందులో సైతం ఆయిల్ వాసన వచ్చింది. ఇలాంటి మందులు ఇచ్చి పేద ప్రజల ప్రాణాలతో చలగాటం ఆడుతున్నారని బాధితుడు ఆగ్రహం వ్యక్తం చేశారు.

గృహిణి హత్య

మాదాపూర్, సెప్టెంబర్ 30: గృహిణి దారుణ హత్యకు గురైన ఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. బండి స్పందన (29)కు రెండేండ్ల కిందట వైజాగ్‌కు చెందిన విజయ్ కుమార్‌తో వివాహం జరిగింది. పెండ్లి అనంతరం వీరిద్దరు కలిసి మియాపూర్ దీప్తీశ్రీ నగర్‌లో ఉంటున్నారు. వీరి కాపురం 10 నెలల పాటు సజావుగా సాగింది. ఆ తరువాత ఇద్దరి మధ్య వివాదాలు మొదలయ్యాయి. దీంతో భార్యాభర్తలు వేర్వేరుగా ఉంటున్నారు. స్పందన ప్రస్తుతం తల్లి నమ్రత, సోదరుడితో కలిసి ఉంటున్నది. విజయ్ కుమార్ స్థానికంగా ఉన్న స్నేహా చికెన్ సెంటర్‌లో అకౌంటెంట్‌గా పనిచేస్తూ.. అదే కాలనీలో ఉంటున్నాడు. ప్రైవేట్ పాఠశాలలో టీచర్‌గా పనిచేస్తున్న స్పందన తల్లి నమ్రత సోమవారం ఉదయం 8 గంటలకు స్కూలుకు వెళ్లింది. ఉదయం 10 గంటల తరువాత దుండగులు స్పందన ఉన్న ఫ్లాట్‌లోకి ప్రవేశించి కత్తి, ఇనుప రాడ్డుతో ఆమె ముఖం, శరీర భాగాలపై విచక్షణ రహితంగా దాడి చేశారు. తీవ్ర గాయాలతో స్పందన అక్కడికక్కడే మృతి చెందింది. స్పందనను హత్య చేసిన దుండగులు.. ఇంటికి తాళం వేసి వెళ్లిపోయారు. సాయంత్రం 4 గంటలకు స్కూల్ నుంచి ఇంటికి వచ్చిన నమ్రతకు ఇంటికి తాళం కనిపించింది. వెంటనే కుమార్తెకు ఫోన్ చేసింది. ఫోన్ లిఫ్ట్ చేయకపోవడంతో తాళం పగులగొట్టి ఇంట్లోకి వెళ్లి చూడటంతో బెడ్ రూంలో స్పందన రక్తపు మడుగులో కనిపించింది. వెంటనే మియాపూర్ పోలీసులకు సమాచారమిచ్చారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతురాలు తల్లి నమ్రత ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. తన కూతురు మృతికి ఆమె భర్తే కారణమని ఆరోపిస్తున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ఓం శివదుర్గా జ్యోతిష్యం
★ వీరు శివదుర్గ దైవశక్తితో కేరళ సమాధి జపం సర్వమంత్ర సిద్ధి పొంది వున్నారు. అఘోర మరియు నాగసాధువులతో కలిసి సాధన పొంది వున్నారు. ఎటువంటి సమస్యలకైనా 11 రోజులలో పరిష్కారం, శివం రోడ్. ఫోన్: 9866177085
NT-331742

కేరళ మహం మాంత్రికుడు
★ కేరళ మహం మంత్రికుడు స్త్రీ పురుష వశీకరణ స్పెషలిస్ట్ పండిత్ విశ్వరాజ్ : భార్యాభర్తల కలహాలు, శత్రు నాశనం, ప్రేమ సమస్యలు & మీ ఎటువంటి సమస్యలకైనా 5 గంటల్లో 100% పరిష్కారం. ఫోన్‌లో పరిష్కారం చేయగలరు. 8121931984.
NT-334815

GOLD FINANCE

★ మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739.
NT-335055

TOURS & TRAVELS

★ మహాదేవ టూర్స్; 12/10 సోమనాథ్ + 3 జ్యోతిర్లింగాలు 8 క్షే; 06/11 కార్తీకంలో కాశీ యాత్ర 9 నిద్రలు; 25/11 రామేశ్వరం యాత్ర 25 క్షే; 16/11 కామాఖ్య యాత్ర 7 క్షే; 10/12 సిమ్లా, మనాలి + నవదేవీలు @ 9908844377.
NT-336721

OLD AGE HOME

★ వృద్ధులు, Rtd. ఎంప్లాయిస్ విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి, 24/7 మెడికల్ సర్వీస్, ఉప్పల్ మరియు ECIL- కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. ఫోన్: 7981467036, 9391039990, 8074327715.
NT-331743

PLOT FOR SALE

★ నాగార్జునసాగర్ హైవే యాచారం టౌన్‌లో గజం: రూ. 8,990/- DTCP అప్రూవల్ లేఔట్‌లో & కడ్తాల్ మైసిగండి దగ్గర గజం: 9,990/-. స్పాట్ రిజిస్ట్రేషన్, 25% పేమెంట్ చేసిన వారికి 5 గ్రా॥ గోల్డ్ ఫ్రీ. Ph: 9014297729, 8919631310.
NT-333139

HOUSE FOR SALE

★ Yapral Near Durgamma Temple, Independent House, North Face, G+1, 135 Sq.yds., Fully Furnished, Negotiable. Cont: 9849606836, 9100278027.
NT-334808

WANTED
jobs Apply Now!
★ ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో Sales & Door to Door మార్కెటింగ్ చేయడానికి Males & Females కావలెను. Quali: Inter, Degree. మం